జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 18 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 5

## వికే కోల్ మైన్ ను సందర్శించిన సిఎండి



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 17 – ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం కొత్తగూడెం ఏరియాలోని వికె కోల్ మైన్ ను సందర్శించారు. వికె కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు. అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో , హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీక్షించారు. ఈ సందర్శన సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి, డిస్పాచ్ వివరాలను

మిగతా 2 లో...





# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

◆ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**చర్ల, నవంబర్ 17:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం చర్ల , కుదునూరు సత్యనారాయణ పురం , మేడివాయ, గోమ్మగూడెం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రంను ముఖ్యఅతిథిగా పాల్గొని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. రైతులు, మండల అధికారులు, మండల నాయకులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ రైతే రాజు అన్న నినాదంతో రైతు కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన వెంటనే అధికారులు తీసుకొవాలని ఆదేశించారు. వరి ధాన్యం ఏ గ్రేడ్ క్వింటాకి 2389 రూపాయలుగా వరి ధాన్యం సాధారణ రకం 2369 రూపాయలుగా ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహంగా సన్న బియ్యానికి 500 రూపాయల బోనస్ గా ఇవ్వటం జరుగుతుందని అన్నారు. రైతులు పండించిన పంటని కోత తరువాత తగు జాగ్రత్తలు తీసుకోవాలని వరి ఎండబెట్టే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే రంగు మారి ఫంగస్ లాంటివి వచ్చి నాణ్యత తగ్గే ప్రమాదం ఉన్నదని తగు జాగ్రత్తలు తీసుకొని పంటని ప్లాస్టిక్ బస్తాల్లోకి తీసుకోవాలని ప్లాస్టిక్ బస్తాలలో తీసుకునే సమయంలో రాళ్లు చెత్త రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముందుగానే వరి ధాన్యాన్ని గ్రేట్ చేసుకుని తాలు గింజలు లేకుండా చూసుకున్నట్లయితే నాణ్యత పెరిగి సరైన మద్దతు ధర లభించేది అవకాశం ఉంటుందని అన్నారు . మిల్లర్లు కూడా రైతులని ఎటువంటి ఇబ్బంది పెట్టొద్దని ఇప్పుడు సొసైటీలో అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని రైతులందరూ పండించిన పంటను సొసైటీలో ప్రభుత్వ నిర్ణయించిన ధరకు వారు విక్రయించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్ల పిఎసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్ ,చర్ల మండల తాసిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి ఏ లావణ్య ,చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, సత్యనారాయణపురం సొసైటీ చైర్మన్ మందపాటి అచ్యుత శ్రీనివాస రాజు, కాపుల కృష్ణార్జునరావు, లంక రాజు మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్క గిరిజన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

### భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్

**భద్రాచలం, నవంబర్ 17,ప్రజాజ్యోతి :** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలనుండి గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజన కుటుంబాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ సమస్యల గురించి గిరిజన దర్బార్ లో విన్నవించడానికి వచ్చిన గిరిజనుల నుండి యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి, ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ కు ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాల కొరకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటార్ల కొరకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి

మిగతా 2 లో...

## ఇల్లెందు బిఆర్ఎస్ వర్గ పోరు సమసిపోయేనా?

- ఇల్లెందు పట్టణ అధ్యక్షుడిగా జబ్బార్ ఖరారు
- కేటీఆర్ ఆదేశాలతో ఇరువర్గాలతో ఎంపీ వద్ది రాజు, ఎమ్మెల్సీ తాతా మధు సమావేశం
- కేటీఆర్ ఆదేశాలు, వద్దిరాజు, తాత మధు సూచనలు పాటిస్తారా!
- సమన్వయంతో పని చేయాలని ఇరువర్గాలకు సూచన
- జిల్లా అధ్యక్షుడి నిర్ణయమే ఫైనల్ అంటూ స్పష్టికరణ



2లో...

## ఏసీబీకి చిక్కిన... అవినీతి తిమింగలాలు

- ఏసిబి అదుపులో ఇల్లెందు సివిల్ సప్లై డిటి, టెక్నీషియన్, రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు
- ◆ రేషన్ డీలర్ నుంచి రూ. 30వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ ముగ్గురు
- ◆ గతంలోనూ ఏసీబీకి



చిక్కిన డీటీ యాకూబ్ పాషా

**ఇల్లెందు, నవంబర్ 17, ప్రజాజ్యోతి:** ఇల్లందు సివిల్ సప్లై డిటి మొహమ్మద్ యాకూబ్ పాషా, ఈపాస్ టెక్నికల్ అసిస్టెంట్ ఏ విజయ్,

మిగతా 2 లో...

## ప్రతి ఒక్క గిరిజన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు దరఖాస్తులు వచ్చాయి. అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ,గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి బోరు, మోటార్లు ఇప్పించుట కొరకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం, కరెంటు ఇప్పించుట కొరకు, నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వితంతు, ఒంటరి మహిళ, ఆసరా పెన్షన్లు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో మరియు ఆన్లైన్ ద్వారా నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ,ఆర్సిఓ గురుకులం అరుణ కుమారి,ఏ డి ఎమ్ హెచ్ ఓ సైదులు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏవో సున్నం రాంబాబు,ఏపీఓ పవర్ వేణు , ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ ఆదినారాయణ,హెచ్ ఈ ఓ లింగా నాయక్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది ప్రమీల భాయ్,మోహన్,నాగేశ్వరరావు,జోగారావు,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వికే కోల్ మైన్ ను సందర్శించిన సిఎండి

(మొదటి పేజీ తరువాయి...)



ఏరియా జిఎం ఎం. షాలేం రాజు వివరించారు.అనంతరం వ్యూ పాయింట్ వద్ద ప్లాంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ( ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, వికే కోల్ మైన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు ,మేనేజర్ రామ చంద్ర మురళి, ఇతర సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్ బాషా హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**పినపాక, నవంబర్ 17(ప్రజాజ్యోతి):** పినపాక మండలం, ఇ.బయ్యారం క్రాస్–రోడ్:ఎక్సలెంట్ బాషా హైస్కూల్‌లో నవంబర్ 14బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం బాలల దినోత్సవ ప్రధాన వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకలను ఉద్దేశించి ఛైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక–మానసిక శక్తిని పెంపొందిస్తాయన్నారు. పోటీ భావన, ఐక్యత, క్రమశిక్షణను అభివృద్ధి చేస్తాయన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు విద్యార్థులకు సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. విశిష్ట అతిథులైన మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ పి. సురేష్, కరకగూడెం సబ్ ఇన్స్పెక్టర్ పి.వి.ఎన్.రావు విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఉన్నత భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఆరు రోజుల పాటు సీనియర్–జూనియర్ విభాగాల్లో నిర్వహించిన కబడ్డీ, డ్రాయింగ్, లెమన్ & స్పూన్, పరుగు పందెం తదితర పోటీల్లో విజేతలకు అతిథుల చేత బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యూసఫ్ షరీఫ్, యాకుబ్ షరీఫ్, ఎం.వి. నర్సారెడ్డి, నరేంద్ర, సురేష్, ఇంఛార్జులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇల్లెందు బిఆర్ఎస్ వర్గ పోరు సమసిపోయేనా?

- -ఇల్లెందు పట్టణ అధ్యక్షుడిగా జబ్బార్ ఖరారు
- -కేటీఆర్ ఆదేశాలతో ఇరువర్గాలతో ఎంపీ వద్ది రాజు, ఎమ్మెల్సీ తాతా మధు సమావేశం
- -కేటీఆర్ ఆదేశాలు, వద్దిరాజు, తాత మధు సూచనలు పాటిస్తారా!
- -సమన్వయంతో పని చేయాలని ఇరువర్గాలకు సూచన
- -జిల్లా అధ్యక్షుడి నిర్ణయమే ఫైనల్ అంటూ స్పష్టికరణ



**ఇల్లెందు, నవంబర్ 17, ప్రజాజ్యోతి:** ఇల్లెందు బిఆర్ఎస్ లో గత కొంతకాలంగా కొనసాగుతున్న వర్గ పోరుకు కొనసాగుతుందా లేక సమసిపోతుందో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. ఇటీవల కాలంలో పార్టీ అధినాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన కార్యక్రమాలను ఉద్యమ నాయకుడు దిండిగాల, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ వర్గాలు వేరువేరుగా చేపట్టడం విధితమే. ఈ నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఇల్లెందు పట్టణ అధ్యక్షుడిగా దిండిగాల వర్గానికి చెందిన మహమ్మద్ జబ్బర్ ను ప్రకటించడం జరిగింది. మహమ్మద్ జబ్బార్ ను పట్టణ అధ్యక్షుడిగా ప్రకటించిన కొద్దిసేపటికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ హరిప్రియ తన వర్గానికి చెందిన సిలివేరు సత్యనారాయణ అధ్యక్షుడిగా ప్రకటించడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ప్రకటించిన అధ్యక్షుడి పేరు చెల్లదని నియోజకవర్గానికి తానే బాధ్యురాలినని తాను ప్రకటించిన పట్టణ అధ్యక్షుడు సిలివేరు సత్యనారాయణ కొనసాగుతాడని, జిల్లా అధ్యక్షుడు పొరపాటున జబ్బార్ ను నియమించారని, తాను కూడా సిలివేరు సత్యనారాయణకే ఇవ్వమని సూచించానని చెప్పడం జరిగింది. దింతో పట్టణ అధ్యక్షుడి విషయంలో సోషల్ మీడియా వేదికగా పలు పోస్టులు చక్కర్లు కొట్టాయి. జిల్లా అధ్యక్షుని నియామకమే ఫైనల్ అని తెలిసిన దిండిగాల వర్గానికి చెందిన మహమ్మద్ జబ్బార్ కు అధ్యక్షునిగా ప్రకటించిన మరుసటి రోజు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే, ఇల్లెందు నియోజకవర్గ ఇంచార్జ్ హరిప్రియ పట్టణం లోని జెకె కాలనీలో బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయాన్ని ప్రారంభించి, తాను ఎంపిక చేసిన పట్టణ అధ్యక్షుడు సిలివేరు సత్యనారాయణకు సైతం సన్మానాలు చేయడం జరిగింది. ఈ క్రమంలో ఆ సన్మాన కార్యక్రమానికి సంబందించిన ఫోటోలు సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి వెళ్లడంతో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మదు లకు ఫోన్ చేసి ఇల్లందు పట్టణ అధ్యక్షుని ఎంపిక విషయంలో దిండిగాల, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ను కూర్చోబెట్టి మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించినట్లు సమాచారం. ఈ క్రమంలో యంపి వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మదు లు రెండు వర్గాల బాధ్యులకు ఫోన్ చేసి ఖమ్మం రావాలని సూచించారని తెలుస్తుంది. ఖమ్మం వెళ్లిన ఇరు వర్గాల వారితో పదవుల విషయంలో జిల్లా అధ్యక్షుడి నిర్ణయమే ఫైనల్ అని, ఎవరు పార్టీ నిర్ణయాన్ని అతిక్రమించవద్దని తేల్చి చెప్పినట్టు సమాచారం. అదే విదంగా భవిష్యత్తులో పార్టీలో వర్గాల పేరుతో ప్రజల్లో పార్టీ చులకన కాకుండా కలిసికట్టుగా పనిచేయాలని, పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని కలిసికట్టుగా చేయాలని సమిష్టిగా చేపట్టాలని చెప్పినట్టు తెలుస్తుంది. అదేవిదంగా రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కృషి చేయాలని సూచించినట్లు సమాచారం. ఇలా గ్రూపులుగా విడిపోయి వేర్వేరు కార్యక్రమాలు చేస్తే ప్రజల్లో పార్టీపై నమ్మకం పోయే ప్రమాదం ఉందని, అలా ఎవరు ముందుకు వెళ్ళవద్దని సున్నితంగా చెప్పినట్టు తెలుస్తుంది. పార్టీ అధి నాయకత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన, సోషల్ మీడియా వేదికగా పోస్టులు చేసిన పార్టీ తీసుకునే క్రమశిక్షణ చర్యలకు బాధ్యులవుతారని సూచించారని తెలుస్తుంది. ఇల్లెందు బిఆర్ఎస్ లో మొదలైన వర్గ పోరు ముగిస్తుందా లేక కొనసాగుతుందా అనే విషయంపై స్పష్టత రావాలంటే కొన్ని రోజులు వేచి ఉండాల్సిందే.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలాలు

(మొదటి పేజీ తరువాయి...)

ఇల్లెందు రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరిష్ సోమవారం ఏసీబీకి చిక్కారు. ఎసిబి డిఎస్పి వై. రమేష్ తెలిపిన వివరాలు ప్రకారం ఓ రేషన్ షాపులో స్టాక్ తక్కువగా ఉన్నందున రూ 30 వేలు లంచం ఇవ్వాలని సంబంధిత డీలర్ ను డిమాండ్ చేశారు. ఈ క్రమంలో డిటి యాకూబ్ పాషా, విజయ్ రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరిష్ కు రూ 30 వేలు నగదు ఇవ్వాలని రేషన్ డీలర్ ను ఆదేశించారు. ఈ క్రమంలో రేషన్ డీలర్ డ్రైవర్ కావడంతో తమ వద్ద అంత డబ్బు లేదని చెప్పినప్పటికీ వినకుండా చెల్లించాల్సిందేనని డిటి, విజయ్, రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరిష్ ఒత్తిడి చేశారన్నారు. ఈ నేపథ్యంలో రేషన్ డీలర్ ఏసీబీని సంప్రదించి వివరాలు తెలపడంతో సోమవారం ఉదయం రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరీష్ కు చెందిన జగదాంబ సెంటర్ లోని ఓ సెల్ షాప్ లో రేషన్ డీలర్ డబ్బులు ఇస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు. మొదట పట్టుబడ్డ రేషన్ షాప్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరీష్ ను ఇల్లందు తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి పూర్తిస్థాయి విచారణ చేపట్టగా సివిల్ సప్లై డిటి, టెక్నీషియన్ విజయ్ ఒత్తిడి మేరకే డీలర్ నుంచి డబ్బు తీసుకున్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఏసీబీ డిఎస్పీ తెలిపారు.

### ♦ గతంలోనూ సివిల్ సప్లై డీటీ ది ఇదే తంతు

ప్రస్తుతం ఏసీబీకి పట్టుబడ్డ ఇల్లెందు సివిల్ సప్లై డిటి మహమ్మద్ యాకూబ్ పాషా 2011లో కొణిజర్లలో ఓ వైద్యుడు నుంచి రూ. 30 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా దొరికారని తెలిపారు. ఆ కేసు ఇంకా కొనసాగుతుందని ఈ క్రమంలో మళ్లీ పట్టుబడ్డాడని టిఎస్పి వై రమేష్ తెలిపారు. సివిల్ సప్లై డిటి యాకూబ్ పాషా పై చాలా ఫిర్యాదులు అందాయని గత కొంతకాలంగా నిఘా పెట్టామని తెలిపారు. రేషన్ షాపులను తనిఖీలు చేయడం చిన్నచిన్న పొరపాట్లు ఉన్న రూ. వేలలో డబ్బులు డిమాండ్ చేస్తూ రేషన్ డీలర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. రేషన్ డీలర్ కు విసుకు చెంది ఏసీబీకి సమాచారం అందించినట్లు స్పష్టం చేశారు.

### ♦ లంచం డిమాండ్ చేస్తే సమాచారం ఇవ్వండి

ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీకి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డిఎస్పి వై రమేష్ తెలిపారు. 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఏసిబి కి సమాచారం ఇస్తే వారి పనులు కావనే అనుమానం వద్దని, ఆయా పనుల బాధ్యత ఏసిబి దేనని తెలిపారు.

## ప్రాచీన యోగ దినచర్య పై అవగాహన సదస్సు



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 17 – ప్రజాజ్యోతి:** సింగరేణి సి అండ్ ఎండి బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు ఆధ్వర్యంలో జివిటిసి సహకారంతో రుద్రంపూర్ ఏరియాలోని ఆర్ సి ఓ ఏ క్లబ్ నందు ప్రాచీన యోగ దినచర్య అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏం షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా సేవాధ్యక్షురాలు జి మధురవాణి పాల్గొని, ఈ కార్యక్రమమును ఉదేశించి మాట్లాడుతూ... ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థలో రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత బాగుంటుందని, దీనిలో భాగముగా ప్రాచీన యోగ దినచర్యను ఏర్పాటు చేయడమైనది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగ ట్రైనర్ శ్రీ షణ్ముఖ శివ చంద్ర గారు ఉద్యోగులకు ఆరోగ్యం , పురాతన యోగ జీవనశైలి పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేంద్ర బాబు ఎస్ఓటు జియం జీవి కోటిరెడ్డి డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, జివిటీసీ మేనేజర్ బి లక్ష్మణ్ యోగ ట్రైనర్ శ్రీ షణ్ముఖ శివ చంద్ర సేవా సెక్రెటరీ వై అనిత, సేవ కో–ఆర్డినేటర్ సిహెచ్ సాగర్ , ఇతర డిపార్టుమెంటు ఆఫీసర్లు, ఆఫీస్ సిబ్బంది, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలి

- వలస ఆదివాసులకు హక్కు పత్రాలు ఇవ్వాలి
- ఐటీడీఏ కార్యాలయం ముందు ధర్నా
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం





**భద్రాచలం టౌన్, నవంబర్ 17(ప్రజా జ్యోతి ):** చర్ల మండలం తిమ్మిరి గూడెం గ్రామంలో ప్లాంటేషన్ పేరుతో సాగు భూములు లాక్కోవడాన్ని ఆపాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోడు సాగుదారులతో ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పోడు భూములు సాగు చేస్తూ జీవిస్తున్న వలస ఆదివాసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్షత చూపిస్తుందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో వలస ఆదివాసీలకు హక్కుపత్రాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి హక్కు పత్రాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు, ఆదివాసీల భూములకు రక్షణ లేకుండా ఫారెస్ట్ అధికారులు వేధింపులతో నిరంతరం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు వలస ఆదివాసీలో పిల్లల చదువులకు కులం సర్టిఫికెట్లు లేక అనేక అవస్థలు పడుతున్నారని తెలి పారు ఈ సమస్య నుండి పరిష్కారం చూపించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తిమ్మిరి గూడెం గ్రామంలో సాగులో ఉన్న భూముల్లో ప్లాంటేషన్ పేరుతో జెసిబిలతో కందకాలు త్రవ్వడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు, ఎమ్మెల్యే వెంకటరావు కూడా ఆ గ్రామంలో పర్యటించి ఆదివాసుల భూములకు రక్షణ కల్పిస్తామని చెప్పారని,కానీ ఫారెస్ట్ అధికారులు మళ్లీ భూముల్లో కందకాలు తవ్వడం ప్రారంభించారని అన్నారు.ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ వెంటనే స్పందించి కందకాలు తవ్వడాన్ని ఆపాలని పోడు సాగుదారులతో చర్చలు జరపాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చర్ల మండల కార్యదర్శి బందెల చంటి, మడకం రాజు, 8 గ్రామాల పోడు సాగుదారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం కు భవనం, 5 కుంటల భూమి ఏర్పాటు






**టేకులపల్లి,నవంబర్17,ప్రజాజ్యోతి:** గ్రంథాలయం శాఖ కార్యాలయం శిధిలమై పడిపోయే స్థితిలో ఉన్న భవనాన్ని పరిస్థితిని చూసి జిల్లా కలెక్టర్ తో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య నూతన భవనాన్ని మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించి స్థానిక ఎమ్మార్వో ని గ్రంథాలయం కొరకు భవనం ఇవ్వవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు.అందులో భాగంగా టేకులపల్లి ఎమ్మార్వో వీరభద్రం ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ని పిలిపించి గ్రంథాలయం శాఖ భవనముకు ఐదు గుంటల స్థలం ఇస్తున్నామని వారికి ఎమ్మార్వో వీరభద్రం తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గ్రంథాలయమునకు భవనము,ఐదు కుంటల స్థలం కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని ఉన్న పేద విద్యార్థులు చాలామంది దూర ప్రాంతాలకు వెళ్లి కాంపిటేటివ్ కు ప్రిపేర్ అవుతున్నారు.. ప్రత్యేకంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల ల్యాండ్ సర్వేయర్, గ్రంథ పాలకుడు నాగన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సబ్జెక్టుకు సంబంధించిన బోధన సామర్థ్యాల అభివృద్ధి చేసుకోవాలి

- గిరిజన సంక్షేమ శాఖ డీడీ అశోక్ వెల్లడి




**భద్రాచలం, నవంబర్ 17,ప్రజాజ్యోతి :** ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు సబ్జెక్టుకు సంబంధించిన బోధన సామర్థ్యాల అభివృద్ధి, ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభ్యాసన ప్రక్రియలు పరిశీలించి పర్యవేక్షణ చేయడానికి అందిస్తున్న ఈ శిక్షణను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సరైన విద్యాబోధన చేయాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు. సోమవారం నాడు భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 5 రోజుల ఉపాధ్యా సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాపాల్గొని శిక్షణ కార్యక్రమమును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఈ ఐదు రోజుల సామర్థ్య నిర్మాణ శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతో దోహద పడుతుందని అన్నారు. ఉపాధ్యాయులకు సులభంగా పాఠ్యపుస్తకాలు బోధించడానికి ఉపయోగపడుతుందని, దీనిని ఉపాధ్యాయులందరూ చక్కగా ఉపయోగించుకొని పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధించడానికి దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహ మరియు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడానికి ఉపాధ్యాయులు ముందుండాలని ఆయన కోరారు. హెచ్ ఎంలు పరిపాలన విభాగంలో మెలకువలు నాయకత్వ లక్షణాల పెంపుదలకు తరగతి గదిలో అభ్యాసన ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మొత్తం 180 మంది ఉపాధ్యాయులు,12 మంది డి.ఆర్ .పీలు పాల్గొన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఏసీఎంఓ రమేష్, ఎస్ సి ఆర్ పిలు, హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం బస్సు సర్వీస్ ప్రారంభం



**ఇల్లందు, నవంబర్ 17, ప్రజాజ్యోతి:** ఇల్లందు డిపో నుంచి మేడారం వెళ్లే బస్సు సర్వీస్ ను సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేడారం వెళ్లేందుకు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ప్రత్యేక బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఇల్లందు నుంచి బయలుదేరి గుండాల, పస్రా మీదుగా మేడారం చేరుకుంటుందని తెలిపారు. మరల సాయంత్రం మేడారం నుంచి పస్రా, గుండాల మీదుగా ఇల్లందు వస్తుందన్నారు. ఇల్లందు నుంచి మేడారంకు రూ. 100 టికెట్ అని, ప్రజలు ఈ బస్సు సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ సూర్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, కొక్కు నాగేశ్వరరావు, పింగళి నరేష్, వెంకన్న, రాజేందర్, జాఫర్, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తిప్పనపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 17 – ప్రజాజ్యోతి:** చంద్రుగొండ మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో రాజ మహమ్మద్ జాన్బీ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంలో రజాక్ అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిప్పనపల్లి పంచాయతీలోని అహ్మద్ నగర్,వెంకటాపురం, తిప్పనపల్లి గ్రామాలకు చెందిన సుమారు 150 మంది రోగులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశారు. శాస్త్ర చికిత్స అవసరమైన 15 మంది రోగులకు కంటి శాస్త్ర చికిత్స చేసేందుకు వెంటనే తమ వాహనంలో ఖమ్మం లోని మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు. వారికి ఉచితంగా శస్త్ర చికిత్స చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా 2000 రూపాయలు విలువచేసే ఉచిత ఫ్యామిలీ ప్రివిలైజ్ కూపన్లను ఉచితంగా గ్రామస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పీకే ఎం ఖాన్, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ట్రస్ట్ చర్మన్ పాషా జునేడ్,ఐ ఎన్ టి యు సి సభ్యులు కొమరయ్య, ఎస్కే గౌస్, సీతారామరాజు, మహేష్, రజాక్,వెంకటేశ్వర్లు పంచాయతీ సెక్రెటరీ సిహెచ్ శివ నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ధరావత్ రామారావు, మచ్చా కుమార్, జాకీర్ హుస్సేన్, యాకూబాలి, మల్లికార్జున్, ఆకుల రాంబాబు, హాస్పిటల్స్ సిబ్బంది దేవేందర్, పాషా పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 17 – ప్రజాజ్యోతి:** సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్, డైరెక్టర్ పా గౌతం పోట్రూ సూచనల మేరకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మంగళావారం కార్పొరేట్, కొత్తగూడెం ఏరియాలలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు , రిటైర్డ్ కార్మికులు, వాళ్ళ కుటుంబసభ్యులకు కార్పొరేట్ ఏరియాలోని ప్రకాశం స్టేడియం లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా లో పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, మెడికల్ కార్డ్ హోల్డర్స్, వారి 35 సంవత్సరాల పై ఉన్న మహిళా కుటుంబ సభ్యులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని, వైద్య పరీక్షలకు వచ్చే వారు పరీక్షల కొరకు ఉదయం 9 .00 గంటల నుంచి ప్రకాశం స్టేడియం కి రావాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బూర్గంపహాడ్,నవంబర్17 (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అందుబాటులోనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, నిబంధనల మేరకు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, సంఘ సెక్రటరీ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ప్రతిభ చూపించిన ఈఎంఆర్ఎస్ విద్యార్థులు



**టేకులపల్లి,నవంబర్17,ప్రజాజ్యోతి:** ఒడిస్సా రాష్ట్రంలోని 5వ జాతీయస్థాయి ఈ ఎం ఆర్ ఎస్ పోటీలు 11 నుంచి 15వ తారీకు వరకు నిర్వహించిన జాతీయస్థాయిలో టేకులపల్లి ఈఎంఆర్ఎస్ విద్యార్థులు ప్రతిభ చూపించారు. జాతీయ స్థాయిలో టేకులపల్లి విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ఈ ఎం ఆర్ ఎస్ ప్రాతినిధ్యం వహించడం జరిగింది. ఇందులో వాలీబాల్ ప్రథమ బహుమతి, జూడో లో వీ.రగు, జీ చరణ్, టైక్వాండో విభాగంలో కే.సాయి చరణ్, స్విమ్మింగ్ లో పి.కిరణ్ నాయక్ గోల్డ్ మెడల్ సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను టేకులపల్లి ఈ ఎం ఆర్ ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణ,పీఈటి మహేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

## తేమ శాతంతో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలి





**జూలూరుపాడు నవంబర్ 17 ప్రజా జ్యోతి:** జూలూరుపాడు మండల సిపిఎం పార్టీ కమిటీ సమావేశం సభ్యులు గార్లపాటి వెంకటి అధ్యక్షతన సోమవారం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాలు తీవ్రతన పత్తి రైతు ఇప్పటికి అతలాకుతలమైందని వర్షాలు విపత్తులను తట్టుకొని రైతు అంతా ఎంతో పత్తి పండిస్తే తీరా పత్తి అమ్మేటప్పటికీ వస్తే తేమశాతం పేరుతో కోతలు విధించి ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువ రేట్లకు మధ్య దళారీలు కొనుగోలు చేస్తున్నారని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు తేమ శాతం అనే నిబంధన లేకుండా సిసిఐ కార్పొరేషన్ వారే కొనుగోలు చేయాలని ఆయన అన్నారు అలాగే ఈ సంవత్సరం అధిక వర్షాలు కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర ప్రభు త్వం రైతులని ఆదుకోవాలని రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన అన్నా రు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ గారు పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ పార్టీ మండల కమిటీ సభ్యులు గడిదేసి కనకరత్నం ధారావత్ రమేష్ తాటి పద్మ ఓడల వెంకటేశ్వర్లు పార్టీ శాఖ కార్యదర్శిలు బొల్లి లక్ష్మయ్య తోలం సరస్వతి బానోత్ రూప బోడ అబిమిత్ర పాల్గొన్నారు.

## సాయి మందిరంలో ఘనంగా కార్తీక మాస పూజలు

- **పూజల్లో పాల్గొన్న మహిళలు.**

**జూలూరుపాడు సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి:** కార్తీక మాసం సోమవారం జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న సాయి మందిరం లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. పూజా రి శ్రీరామచంద్రమూర్తి పూజా కార్యక్రమాలకు ఏర్పాటు చేశారు కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీరామచంద్ర మూర్తి మాట్లాడుతూ భక్తులకు పూజలు జరిపించేందుకు అన్ని ఏర్పాట్లను చేసామని భక్తులు వారి వెంట తెచ్చుకున్న వస్తువులతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని కార్తీకమాసం సోమవారం చివర కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గోత్రనామాలతో పాటు కుంకు మ పూజలు కూడా జరిపించామని ఈ పూజా కార్యక్రమాలతో ఆయురారోగ్యాలను కలుగజేయాలని ఆకాంక్షించామని అన్నారు.



# భద్రాద్రిలో శివయ్యకు లక్ష బిల్వార్చన





- **గోదావరిలో కార్తీక స్నానాలు ఆచరించిన భక్తులు**
- **ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన రామయ్య**

భద్రాచలం, నవంబర్ 17,ప్రజాజ్యోతి :భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన అన్నపూర్ణ సమేత శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం స్వామి వారికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. మారేడు దలాలతో అభిషేకం నిర్వహించారు. అలాగే అధిక సంఖ్యలో భక్తులు శివయ్యను దర్శించుకున్నారు. అదేవిధంగా తెల్లవారుజామున పవిత్ర గోదావరి నదిలో భక్తులు కార్తీక స్నానాలు ఆచరించారు. అలాగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించగా, స్వామి వారు సోమవారం సందర్భంగా ముత్తంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన వెంకటేశ్వర్లు-వెంకట పార్వతి దంపతులు రూ.1,01, 116, భద్రాచలంకు చెం దిన గోవిందం పార్ధసారధి మల్లిక దం పతులు రూ.1,01,116లు నిత్యన్నదాన పథకంకు విరాళంగా అందజేశారు.

## కమ్మ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**టేకులపల్లి,నవంబర్17, ప్రజాజ్యోతి:** టేకులపల్లి కమ్మ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. కమ్మ సంఘం గౌరవ సలహాదారులు ఏపూరి వెంకన్న,గుడిపూడి సత్యనారాయణ,అధ్యక్షులు గుడిపూడి మోహన్ రావు,గౌరవ అధ్యక్షులు నెల్లూరి సత్యం,ప్రధాన కార్యదర్శి తోటకూరి నరసింహారావు, ఉపాధ్యక్షులు రావూరి సతీష్, కోశాధికారి రాయల ప్రశాంత్,కార్య నిర్వహ ణ అధ్యక్షులు తోటకూరి జయంత్ కుమార్, కార్యవర్గ సభ్యులు తోటకూరి శ్రావణ్, నల్లమోతు నరేష్,తోటకూరి నాగరాజు, నెల్లూరి రవి, బొగ్గారపు అజయ్,గాలి విజయ్, సామినేని సత్యప్రసాద్, ముత్తినేని అనిల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలి

- **బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు**




**చర్ల, నవంబర్ 17(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతా రావు డిమాండ్ చేశారు.రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ బెనిఫిట్స్ రాక ఆవేదనకు గురవుతున్నారు అని రిటైర్డ్ అయిన తర్వాత వచ్చే అమౌంట్ తో ఆడపిల్లల పెళ్ళిలు చేసిన అప్పులు తీర్చవచ్చని ఉద్యోగం లేని కుమారులకు వ్యాపారం పెట్టించవచ్చు అని రిటైర్డ్ ఉద్యోగులకు పెళ్లి కాని అమ్మాయిలు ఉన్నారు అని వారి పెళ్లి ఏలా చేయాలని మానసిక ఆవేదన చెందుతున్నారు అని అన్నారు .ఆరోగ్యం బాగోలేని వారు హెల్త్ కార్డులు పనిచేయక అనేక ఇబ్బందులు పడుతున్న రిటైర్డ్ ఉద్యోగులు ఏ ముఖ్యమంత్రి పాలనలో కూడా రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స ఆగలేదు అని కెసిఆర్ ఉద్యోగులకు 30 శాతం పీ ఆర్ సి పిట్మెంట్ 61 సంవత్సరాల వయోపరిమితి పెంచారు అని 5 శాతం ఐ ఆర్ ఇవ్వడం జరిగింది అని కాంగ్రెస్ ప్రభుత్వంలో పీ ఆర్ సి బకాయిలు ఉన్న డీ ఏ లు వస్తాయిని ఉద్యోగులు విశ్రాంతి ఉద్యోగులు ఆశపడి కాంగ్రెస్ ప్రభుత్వాని గెలిపించారు అని అన్నారు .2023 లో ఏన్ని డీ ఏ లు పెండింగులో ఉన్నాయో రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పుటికి ఆ డీ ఏ లు అలాగే పెండింగులో ఉన్నాయి అని డీ ఏ లు నూతన పీ ఆర్ సి లేదు ఉద్యోగ సంఘాలు అడిగితే ఉచిత పథకాలు ఏది ఆపి మీకు ఇవ్వాలి అని ముఖ్యమంత్రి అనడం దురదృష్టకరం అని అన్నారు .ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో ఒక బాగమే కదా ముసలితనంలో అనేక సమస్యలకు ఉపయోగపడతాయి అని ఉద్యోగులను రిటైర్డ్ ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది అని వెంటనే వారి పెన్షన్ బెనిఫిట్స్ రిలీజ్ చేయాలని వారి పడే బాధలకు వారి కుటుంబలలో ఏమైన నష్ఠం జరిగితే ప్రభుత్వామే భాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుంది

- **యస్ అండ్ పిసి జమేదార్లకు పున:శ్చరణ శిక్షణా తరగతులు ప్రారంభం**







**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 17 – ప్రజాజ్యోతి:** సింగరేణి వ్యాప్తముగా ఉన్న ఎస్ అండ్ పిసి జమేదార్లకు విడతల వారీగా నిర్వహించే పునశ్చరణ శిక్షణా తరగతులలో భాగముగా సోమవారం నుండి ఈనెల 22వ వరకు కొత్తగూడెం ఎస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్లో నిర్వహించే 13 వ జమేదార్ల పున:శ్చరణ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చందా లక్ష్మినారాయణ హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చందా లక్ష్మినారాయణ మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, జమేదార్లు ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ గా కీలకపాత్ర పోషిస్తారని, యస్ అండ్ పిసి ప్రధాన విధులలో సెక్యూరిటీ సిబ్బంది రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించి, వారిని సమన్వయంతో విధులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు మార్గదర్శకత్వం వహించాలని, యస్ అండ్ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. త్వరలోనే సెక్యూరిటీ సిబ్బంది అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకుని సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు ఫ్యాబ్రికేటేడ్ చెక్ పోస్టులను అన్ని ఏరియాలకు అందిస్తున్నామని, నాణ్యమైన యూనిఫాం త్వరలోనే అందుతుందని, ఖాళీగా ఉన్న జూనియర్ ఇన్స్ పెక్టర్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జి. యం. (సెక్యూరిటీ) చందా లక్ష్మినారాయణ ఈ నెలాఖరున పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా అన్నీ ఏరియాల నుండి శిక్షణ నిమిత్తం వచ్చిన జమేదార్లు అందరూ జి. యం. (సెక్యూరిటీ) చందా లక్ష్మినారాయణని శాలువా, బొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# శబరి గిరీశునికి శరణార్థుల పాదసేవ

పొగమంచు ముసురుకున్న గోదావరి తీరం... భద్రాద్రి రాముడి దివ్యానుగ్రహం నిండి ఉన్న పవిత్ర క్షేత్రం... ఈ ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామియే శరణం అయ్యప్పా నామస్మరణలతో నేడు భద్రాచలం మారుమోగనుంది. భద్రాద్రి కా మహారాజు కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెటింగ్ ఆవరణలో రెండవ సంవత్సరంగా నిర్వహించబడుతున్న అయ్యప్ప మహా పడిపూజ ఈసారి మరింత విశేషంగా, భక్తి పారవశ్యంతో జరగనుంది. స్వామియే శరణం అయ్యప్ప నినాదాలు ఇవన్నీ కలసి భద్రాద్రి పరిసరాల్లో ఓ అద్భుతమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. భక్తులు పడిపూజను అయ్యప్ప స్వామి పాదసేవలో అర్పించే శరణాగతిగా భావించడం ఈ వేడుకకు మరింత ప్రత్యేకతను ఇస్తోంది. ఈ నేపథ్యంలో నేడు జరగనున్న అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం.

- ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని ప్రతిబింబించే పవిత్ర వేళ
- నేడు భక్తి రసభరిత అయ్యప్ప విశేష పడి పూజ
- భద్రగిరిలో భద్రాద్రి మహారాజు ఘనమైన ఏర్పాట్లు





**భద్రాచలం, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** పొగమంచుతో కప్పుకున్న గోదావరి తీరం... భద్రాద్రి రాముని కరుణాకటాక్షం నిండిన పవిత్ర వాతావరణం... స్వామియే శరణం అయ్యప్పా అనే నినాదాలతో నేడు భద్రాచలం ఆధ్యాత్మిక రంగులో రంగరించడానికి సిద్ధమైంది. భద్రాద్రి కా మహారాజు కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో రెండో సంవత్సరంగా జరుగుతున్న అయ్యప్ప మహా పడిపూజ ఈసారి మరింత విశిష్టంగా, భక్తి పారవశ్యంతో జరిగనుంది. మండల దీక్షలో ఉన్న భక్తులకు పడిపూజ అత్యంత పవిత్రమైన ఆచారం. దీక్ష ప్రారంభమైన తర్వాత భక్తులు తమ ఇరుముడిని సిద్ధం చేసుకుని నియమనిష్టలతో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పాదపూజ నిర్వహిస్తారు. ఈ పూజ ద్వారా భక్తులు తమ యాత్రలో తొలి పవిత్ర సంకల్పాన్ని పునరుద్ఘాటించినట్టే. పది నెట్టముడి నడక, భజనలు, పూజాకార్యాలు ఇవన్నీ కలిసినప్పుడు అయ్యప్ప భక్తిలో వచ్చే గంభీరతను భద్రాచలంలో నేడు సంతరించుకోనుంది.

### ♦ ఆకర్షణగా నిలవనున్న ప్రత్యేక పూజలు

మండల దీక్షలో ఉన్న భక్తులకు పడి పూజ అత్యంత పవిత్రమైన ఆచారం. దీక్ష ప్రారంభమైన తర్వాత భక్తులు తమ ఇరుముడిని సిద్ధం చేసుకుని నియమనిష్టలతో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పాదపూజ నిర్వహిస్తారు. ఈ పూజ ద్వారా భక్తులు తమ యాత్రలో తొలి పవిత్ర సంకల్పాన్ని పునరుద్ఘాటించినట్టే. ఈ సంకల్పానికి తగ్గట్టుగా భద్రాచలం అయ్యప్ప ఆలయ ప్రధాన అర్చకులు అరుణ్ రామచంద్రన్ ఆధ్వర్యంలో మహా పడి పూజ నిర్వహించబడుతుంది. 18 మెట్ల పూజ, ప్రత్యేక హోమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచనున్నాయి.

### ♦ వైభవంగా సిద్ధమైన పడిపూజా ప్రాంగణం

అధ్యాత్మికత, నియమం, భక్తి ఈ మూడు ఒక్కేచోట కలిసే అరుదైన సందర్భంగా నేటి అయ్యప్ప మహా పడి పూజను నిర్వాహకులు విశేషంగా భావిస్తున్నారు. ఈ భావనకు తగ్గట్టుగానే భద్రాచల పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణాన్ని పడి పూజ వేడుక కోసం ప్రత్యేకంగా సుందరంగా తీర్చిదిద్దారు. దీపాల వెలుగులు, పువ్వుల తోరణాలు, అయ్యప్ప భజనల నినాదాలతో మొత్తం పరిసరాలు ఉత్సవ వాతావరణంలో కళకళలాడేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ వేడుకకు ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు, భద్రాచలం సహా సమీప గ్రామాల నుండి నాలుగు వేల మందికి పైగా అయ్యప్ప మాలదారులు, అదనంగా రెండు వేల మందికి పైగా సామాన్య భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

### ♦ పూర్వజన్మ సుకృతం

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో రెండో ఏడాదికీ ఈ మహా పడిపూజను ఇంత వైభవంగా నిర్వహించే అవకాశం రావడం మా అదృష్టంగా భావిస్తున్నాం. భక్తులందరూ శాంతి, క్రమశిక్షణతో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలనే కోరిక మాదీ. ఈసారి భద్రాచలం మొత్తం అయ్యప్ప నామస్మరణతో మారుమోగాలని మా ఆశయం అని పడిపూజ నిర్వాహక కమిటీ ప్రతిని ధి కుప్పాల సాయి వంశీ తేజ మరియు అతని మిత్ర బృందం తెలిపారు.

## పేద ప్రజల పోరాటాలకు ఎప్పుడు ఎర్ర జెండా అండగా ఉంటుంది

- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లులు అందించాలి
- రాజీవ్ యువ వికాసం జాడ తెలపాలి
- పోడు సాగుదారులపై అటవీ శాఖ అధికారులు దాడులు ఆపాలి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అన్నవరం కనకయ్య



**పినపాక,నవంబర్ 17(ప్రజాజ్యోతి):**ప్రజా పోరాటాలకు సిపిఎం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని , పేద ప్రజలకు ఎప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అన్నవరం కనకయ్య అన్నారు. సోమవారంపినపాక మండలం చింతలపాడు గ్రామంలో సిపిఎం శాఖ కార్యదర్శుల సమావేశం జరగింది. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు మార్గదర్శకత్వం చేశారు. గ్రామ స్థాయి సమస్యల నుండి జిల్లా స్థాయి ప్రజా సమస్యల వరకు విస్తృతంగా చర్చించి, ప్రజల అభ్యున్నతికి పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన పలు సమస్యలపై మాట్లాడారు. ఇసుక సొసైటీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బోనస్‌లు ఇంకా పెండింగ్‌లోనే ఉండటం తీవ్రంగా ఖండించారు. ఇసుక తవ్వకాలలో శ్రమించిన కార్మికులకు సరైన పారితోషికం చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని, వెంటనే పెండింగ్ బోనస్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదలను కాపాడే ప్రభుత్వమైతే, వారి హక్కులను కాపాడాలి గానీ ఇలా నిర్లక్ష్యం చేయకూడదన్నారు. గిరిజనులకు ఇంకా ఇసుక బోనస్ ఇవ్వకపోవడంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. అర్హత ఉన్న పేద కుటుంబాలకు ఇళ్లు కట్టివ్వకపోవడం వల్ల అనేక కుటుంబాలు ఇప్పటికీ గుడిసెల్లోనే జీవనాన్ని కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిజమైన అర్హులకే అందాలని ఆయన స్పష్టం చేశారు.రాజీవ్ యువ వికాసం పథకానికి యువకులు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఇప్పటి వరకు ఆజాడలు ఇవ్వకపోవడం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పథకంపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు.అటవీశాఖ అధికారులు పోడు సాగుదారులపై కొనసాగిస్తున్న దాడులను వెంటనే ఆపాలని, పోడు సాగుపై ప్రభుత్వపు తుది నిర్ణయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోడు సాగుదారుల జీవనోపాధి రక్షించడంలో పార్టీ తమతో ఉందని భరోసా కలిపించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, మడివి రమేష్ , దడిగల వెంకన్న, శాఖ కార్యదర్శులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దుర్మార్గంగా వ్యవహరించారు

- హృదయం చెలించిపోతుంది
- ప్రత్యన్మయం చూపకుండా ఇక్కడి నుండి కదిలేదే లేదు
- నిర్ధాక్షణ్యంగా పేదల ఇళ్లను కూల్చారు
- సాబీర్ పాష సిపిఐ జిల్లా కార్యదర్శి





**అశ్వారావుపేట, నవంబర్ 17,ప్రజాజ్యోతి :** ప్రభుత్వ భూము ల్లో పేదలు 5ఏళ్లుగా ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తుంటే నిర్ధాక్షణంగా వారి ఇళ్ళను కూల్చి అధికారులు దుర్మార్గంగా వ్యవహరించారని, నిరుపేదల వెతలు చూస్తుంటే హృదయం చెలించిపోతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష అన్నారు. పట్టణ సమీపంలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్, ఎఫ్ సి ఐ గోడౌన్స్ దగ్గర సర్వే నెంబర్ 1228 లో ప్రభుత్వ భూమి లో సుమారు 250 మంది పేదలు గత 5 ఏళ్లుగా ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నారని అటువంటి ఇళ్ళను సోమవారం తెల్ల వారుజాము నుంచి పోలీస్ రెవెన్యూ అధికారులు యంత్రాలతో విధ్వంసం చేయటం దుర్మార్గమన్నారు. కూలి న ఇళ్లను చూసి బాధితుల ఆర్తనాదాలు కంటతడి పెట్టిస్తున్నాయని నిరుపేదలపై కక్షగట్టి అధికారులు ఎలా వ్యవహరించడం న్యాయం కాదన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబా లు అప్పులు చేసి మరీ ఇల్లు నిర్మించుకున్నారని యంగ్ ఇండి యా స్కూల్ పేరుతో ఈ తీరుగా వ్యవహరించడం హేయమైన చర్య అన్నారు. భూస్వామ్య వర్గాలు పెత్తందారుల చెప్పుడు మాటలతో తప్పుడు పనులు చేయడం సరికాదని అభివృద్ధికి కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ అడ్డు రాదని ఇండస్ట్రియల పేరుతో వందల ఎకరాలు ఆక్రమించుకున్న వారిని వదిలి పేదలపై కక్ష కడతారని ప్రశ్నించారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో పేదలందరికీ పట్టా లు ఇస్తామని మాట ఇచ్చారన్నారు. ఆ మాటను స్థానిక నా యకులు అధికారులు పెడచెవిన పెట్టారన్నారు. ఇక్కడ నష్టపోయిన పేదలకు ప్రత్యాన్మయం చూపించే వరకు ఎక్కడినుండి కదిలే ప్రసక్తే లేదని నష్టమైన వారందరికీ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా నాయకులు నారాటి ప్రసాద్,ని యోజకవర్గ సయ్యద్ సలీమ్, మండల ఇన్చార్జి గన్నిన రామకృష్ణ, కల్లూరు వెంకటేశ్వరరావు, అర్జున్ రావు, పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, పలువురు సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

